జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 17 | జులై | 2025 ◆ పేజీలు : 5

- ముందు పరిషత్ .. తర్వాత పంచాయతీ !
- స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం
- మొదటిగా ఎంపిటిసి, జెడ్పిటిసిల నిర్వహణ
- రాష్ట్ర వ్యాప్తంగా.. ఎంపిటిసి – 5,733, జెడ్పిటిసి – 566 స్థానాలు ఖరారు
- భద్రాద్రిలో ఎంపిటిసి - 233 , జెడ్పిటిసి – 22
- ఇప్పటికే జిల్లాలో సన్నాహకాలు పూర్తిచేసిన అధికారులు

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## మొదటిగా.. ఎంపిటిసి, జెడ్పిటిసి

స్థానిక ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ నేపథ్యం లోనే బుధువారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో మొత్తం ఎంపిటిసి – 5,733, జెడ్పిటిసి – 566 స్థానాలను ఫైనల్ చేసింది. అందులో భద్రాద్రి కొత్తగూడెంలో ఎంపిటిసి -233 , జెడ్పిటిసి – 22 స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్ వరకు ఎన్నికల ప్రక్రియను అధికారులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు ప్రారంభించింది.




2 లో..



## అన్నింటా... ఆమె ముందు..!

- మాట ఇచ్చాం ...చేసి చూపిస్తున్నాం
- మహిళా అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
- కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా మారనున్నారు
- స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ ...
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత.. ఎమ్మెల్యే జారే ఆది నారాయణ

**అశ్వారావుపేట, జూలై 16, ప్రజాజ్యోతి:** అత్యంత శక్తివంతంగా అన్నింట ఆమె ముందు ఉంటుందని మహిళా అభ్యున్నతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, మహిళలకు మాట ఇచ్చాం నేడు చేసి చూపిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలకేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళల శక్తి సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని, వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు సాధికారత కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వడ్డీ లేని రుణాలతో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన బీమా భద్రత, ఉచితబస్ ప్రయాణం,

మిగతా 2 లో...

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి,జూలై 16, ప్రజాజ్యోతి:**మండలం లోని సులానగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో

మిగతా 2 లో...






- మొఖం చాటేస్తున్న మబ్బులు... మురిపిస్తున్న మేఘాలు
- కరుణించని వరుణుడు
- వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాత
- మారుతున్న ప్రకృతి వైపరీత్యాలు
- కాసేపు ఎండ.. మరి కాసేపు వర్షం

## రోహిణి కార్తెను తలపిస్తున్న ఆరుద్ర కార్తె ...

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 16,ప్రజాజ్యోతి:** కాలం మారిందిరో అనే తెలుగు సినిమా పాట మాదిరిగానే రాను రాను ఏడాది కేడాది ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి, ప్రతి సంవత్సరం జూలై నెలలో భారీ వర్షాలు పడి రైతాంగం అనేక పంటలు వేసేందుకు దుక్కులు దున్నే పనిలో నిమగ్నమయ్యే ప్రస్తుత పని రోజులలో నేడు రోహిణి కార్తె తలపించే విధంగా ఎండలు ఉండడంతో ప్రజలు ,రైతులు ఇదేమి కాలమంటూ చర్చించుకోవడం కనిపిస్తుంది, తొలి ఏకాదశి వచ్చిందంటేనే

మిగతా 2 లో...

## నీళ్లు, నిధులు, నియామకాలే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి.
- ప్రజా పాలనలోనే నెరవేరిన చిరకాల కోరిక
- లిఫ్ట్ ఇరిగేషన్ తో గిరిజనుల భూములు సస్యశ్యామలం
- రాజకీయ లబ్దికోసం తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసారు
- రెవిన్యూ, గృహనిర్మాణం, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి



5 లో...

## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



(మొదటి పేజీ తరువాయి...)

ఎక్కడ లేని విధంగా నిరుపేదలకు 5,00,000/-అయిదు లక్షల రూపాయలను ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని అందిస్తుందని అంతేకాకుండా రాష్ట్రం అప్పుల ఉబిలో ఉన్నపటికీ ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ఒక్కొకటికగా ప్రజలకు అందచేస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిపించె విధంగా మనం అందరం కృషి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , తాసిల్దార్ వీరభద్రం,ఎంపీడీఓ మల్లీశ్వరి,టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్,ఎస్సై ఆళ్లకుంట రాజేందర్ ,హోసింగ్ ఏఈ గణేష్,పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్,మండల అధ్యక్షులు దేవా నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజినీ, నాయకులు ఈది గణేష్, పోశాలు,రెడ్యానాయక్, భద్రు నాయక్,మాజీ సర్పంచ్ బుజ్జి – శివ, ఊళ్ళోజి ఉదయ్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, శ్రీనివాస్, సరిత,బొడ్డు అశోక్, చెన్నయ్య,బానోత్ రవి,మాజీ ఎంపీటీసీ శంకర్,, రాసమళ్ళ నర్సయ్య, గురవయ్య, రాందాస్, వీరభద్రం,హనుమంతు,మూడ్ సంజయ్, నాని,బాలకృష్ణ, నాగేశ్వరావు, శివ లాల్, భీముడు,సక్రు,కల్తీ కృష్ణ,బన్సీలాల్, సుధీప్ పాల్గొన్నారు.

## రోహిణి కార్తెను తలపిస్తున్న ఆరుద్ర కార్తె

(మొదటి పేజీ తరువాయి...)

రైతులు పొలం పనిలో సందడిగా ఉంటూ ఆనందోత్సవాలతో పంటలు పండించుకునే సమయంలో గత నెల రోజుల నుండి చెదురు మొదురు వర్షాలు మినహా రైతులు వేసిన పంటలకు సరిపడ వర్షాలు లేక అన్నదాతలు విలవిల లాడుతున్నారు,ప్రతిరోజు ఉదయం కాసేపు ఎండ, మధ్యాహ్నం మరి కాసేపు వాతావరణం చల్లబడటం, సాయంత్రం నుండి ఒక్కసారిగా మబ్బులు కమ్మి భారీ వర్షం పడే విధంగా మేఘాలు మురిపిస్తూనే మరుసటి రోజు విపరీతమైన ఉష్ణోగ్రత నమోదవడంతో ప్రకృతి వాతావరణంలో వస్తున్న మార్పులతో కాలం ఎటు పోతుందోనని ఆరుద్ర కార్తె లో వర్షాలు పడే సమయంలో మబ్బులు మొహం చాటేస్తూ దోబూసులాడుతుండడం, వరుణుడు కరుణించకపోవడంతో రైతులు ,ప్రజలు మారుతున్న కాలాలకు అనుగుణంగా మేసులుకుంటూ ముందుకు పోయే పరిస్థితులు నేడు దాపరిస్తున్నాయని చెప్పుకోవచ్చు, ప్రస్తుతం మండలంలో రైతులు వరి ,పత్తి ఇతర ముఖ్యమైన పంటలు పండించేందుకు విత్తనాలు వేసి సిద్ధంగా ఉండగా సరైన వర్షాలు లేక వేసిన విత్తనాలు ఎక్కడ కుళ్ళిపోతాయోమోనని భయాందోళనలకు రైతులు గురవుతున్న పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి, వాతావరణ శాఖ అధికారులు మాత్రం ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తాయని చెప్పకు వచ్చిన అందుకు భిన్నంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుండడంతో రైతులు, అని వర్గాల ప్రజలు అయోమయంలో పడి ప్రతిరోజు వేసవికాలం, మరి కాసేపు శీతాకాలం, మరికొంత వర్షాకాలంలను చవి చూడాల్సిన రోజులు దాపరించి ఉన్నాయని చెప్పుకునే విధిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం చూస్తుంటే ఇంకా రాబోయే రోజులలో కాలం ఏ విధంగా ఉంటుందో ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు ఎండలు ఉంటాయో ప్రస్తుతం ప్రకృతులను చూస్తుంటే కాలజ్ఞానంలో బ్రహ్మంగారు చెప్పినట్లుగానే జరుగుతున్నాయేమోనని అనుకోవడంలో సందేహం లేదనిపిస్తుంది, ఏదేమైనప్పటికీ ఈ ఏడాది జులై నెల మాత్రం వేసవి కాలాన్ని తలపిస్తుండడంతో రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు,

# మొదటిగా.. ఎంపిటిసి, జెడ్పిటిసి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 17, ప్రజాజ్యోతి : స్థానిక ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ నేపధ్యం లోనే బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో మొత్తం ఎంపిటిసి – 5,733, జెడ్పిటిసి – 566 స్థానాలను ఫైనల్ చేసింది. అందులో భద్రాద్రి కొత్తగూడెంలో ఎంపిటిసి –233 ,జెడ్పిటిసి –22 స్థానాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్ వరకు ఎన్నికల ప్రక్రియను అధికారులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు ప్రారంభించింది. చివరి సారిగా 2019లో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ఈసారి కూడా అదే తరహాలో నిర్వహించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

### మొత్తం స్థానాలు, ఓటర్లు

జిల్లాలో ఈసారి 233 ఎంపిటిసి, 22 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. నూతనంగా ఏర్పడిన భద్రాచలం మండల పరిషత్ కారణంగా మొత్తం స్థానాల సంఖ్య పెరిగింది. ఈ ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా 6,81,174 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. అందులో 3,31,358 మంది పురుషులు, 3,49,816 మంది మహిళలు, 27 ఇతరులు ఉన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా నమోదు కావడం విశేషం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లలో మొత్తం 1,253 పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. బూర్గంపహడ్ మండలం లో అత్యధికంగా 50,420 ఓటర్లు ఉండగా, ఆళ్లపల్లి మండలంలో కేవలం 9,285 ఓటర్లు మాత్రమే ఉన్నారు.ప్రతి మండలానికి కనీసం 5 ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునఃఆవాస పంపిణీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గతంలో తెలిపారు.

### భద్రాద్రి జిల్లాలోని మండలాల్లో ఎంపీటీసీ స్థానాల వివరాలు

| | | | |
|---|---|---|---|
| ఆళ్లపల్లి | 05 | గుండాల | 05 |
| అన్నపురెడ్డిపల్లి | 06 | జూలూరుపాడు | 10 |
| అశ్వారావుపేట | 11 | కరకగూడెం | 05 |
| అశ్వాపురం | 12 | లక్ష్మీదేవిపల్లి | 11 |
| భద్రాచలం | 14 | మణుగూరు | 11 |
| బూర్గంపాడు | 17 | ములకలపల్లి | 10 |
| చంద్రుగొండ | 08 | పాల్వంచ | 10 |
| చర్ల | 12 | పినపాక | 09 |
| చుంచుపల్లి | 12 | సుజాతనగర్ | 08 |
| దమ్మపేట | 17 | టేకులపల్లి | 14 |
| దుమ్ముగూడెం | 13 | ఇల్లెందు | 16 |

ప్రతి మండలానికి ఓ జెడ్పిటిసి స్థానం చొప్పన మొత్తం – 22 స్థానాలు

### ఎన్నికల షెడ్యూల్ త్వరలో..

ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలో ప్రకటించనుంది. నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలను అందులో సమగ్రంగా తెలియజేయనున్నారు. ఇతర జిల్లాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఎన్నికలు ఒకే సమయంలో జరగనున్నాయి.ఆయా మండల స్థాయిలో ఓటర్ల జాబితాను అధికారులు ఇప్పటికే ప్రదర్శించారు. అవసరమైతే మార్చేందుకు కూడా అవకాశమివ్వనున్నారు. ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు ముద్రణ పూర్తయినట్లు సమాచారం. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా శాంతి భద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు జిల్లాలో రాజకీయంగా కీలకంగా మారనున్నాయి. కొత్త డిలిమిటేషన్ , పెరిగిన ఓటర్ల సంఖ్య, గట్టి పోటీతో పాటు మహిళా ఓటర్ల దృక్పథం కూడా ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# అన్నింటా... ఆమె ముందు..!

(మొదటి పేజీ తరువాయి...)

ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి పథకాలు నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పుతో గత ప్రభుత్వం ఏ పేదవాడికి ఉపయోగపడని పనులు చేసిందని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన పేదల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ప్రజా దీవెనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా మారిందన్నారు. గత ప్రభుత్వం రూ.3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రూ.865 కోట్లు పావలో వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాలో జమ చేశామన్నారు. అలానే మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి సహజ మరణానికి రూ .2 లక్షలు ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించిన ప్రభుత్వం మనదే అన్నారు. గత ప్రభుత్వంలో 15 నుంచి 60 ఏళ్ల వయసులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని ఇప్పుడు 15 నుంచి 65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షలాదిమంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం అత్యంత ప్రాధాన్యతగా ఈ ప్రజా ప్రభుత్వం తీసుకుని మొదటి విడతలో అశ్వారావుపేట నియోజకవర్గనికి 4500 మంజూరు చేసింది అన్నారు. వచ్చే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను నిర్మిస్తామన్నారు. అలానే మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి సాధించేందుకు 1000 సోలార్ యూనిట్లు పెట్రోల్ బంకుల నిర్వహణ మహిళా సంఘాల పేరుతో నూతనంగా బస్సులు కొనుగోలు వంటి చర్యలు చేపడుతున్నామని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వా లక్ష్యమన్నారు.

### మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత.. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు, వారికి చేయూతగా నిలిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వారి ఆశలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉందన్నారు. భూభారతి ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలను తీసుకొస్తున్నామని దీనివల్ల రైతులకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఇతర నియోజకవర్గాల కంటే గిరిజన ప్రాంతమైన అశ్వారావుపేట నియోజకవర్గానికి ఎక్కువగా ఇల్లు మంజూరు కావడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటామన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 219 మహిళ స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు 325 స్వయం శక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు క్రింద రూ. 3.23 కోట్లు, బీమా కింద తొమ్మిది స్వయం శక్తి సంఘాలకు రూ.6.88 లక్షల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన 1393 రేషన్ కార్డును లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డిఓ మధు, డిఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తహసిల్దార్ భగవాన్ రెడ్డి ,పలువురు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి

- విద్యా శాఖ మంత్రి ని వెంటనే కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పల రవీందర్




**భద్రాచలం టౌన్, జులై 16 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాటడాతు ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ఎప్పటికప్పుడు రీవ్యు చేసేందుకు రాష్ట్రంలో ముఖ్యమైన శాఖకు నేటికీ విద్యా శాఖ మంత్రి ని కేటాయించపోవాడం సిగ్గుచేటునని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు విద్యా రంగం పై సమీక్షించెందుకు విద్యా శాఖ కు మంత్రి ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన శాఖ లో విద్యా శాఖ ఒకటి అని, అటువంటి విద్యా శాఖ కు మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుందని ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సులో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్, సంతోష్, సతీష్, ప్రభాస్ ఉమా, పద్మావతి, శ్రీలక్ష్మి, జస్మిక, జ్ఞాతిక, సుధారాణి, సానియా తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



**భద్రాచలం టౌన్, జులై 16 (ప్రజాజ్యోతి):** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో నిర్వహిస్తున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ కార్డు క్యాంపునకు చర్ల, దుమ్ముగూ డెం, భద్రాచలం,బూర్గంపాడు 4 మండలాల ప్రజలు ఆధార్ సమస్యలు పరి ష్కారం కోసం అధిక సంఖ్యలో హాజరు కావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధా ర్ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆధార్ కార్డులో పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్పులు, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ కార్డు మొదలగు సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో ఆధార్ క్యాంపుకు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఆధార్ అప్డేట్ కొరకు క్యాంపుకు వచ్చిన వారికి ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు అవసరం కావడంతో వెనదిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకోసం ఆధార్ మెగా క్యాంపును మరో మూడు రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. క్యాంపు నిర్వహించి వదిలేయకుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ కేంద్రంగా నిరంతరంగా ఆధార్ కేంద్రాన్ని నిర్వహించాలని ఆయన కోరారు.

## మావోలకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు



**బూర్గంపహాడ్, జూలై 16 (ప్రజా జ్యోతి) :** మండలంలోని గొత్తికోయల గ్రామా లకు వెళ్లే ప్రధాన రహదారుల వద్ద మంగళవారం అర్ధరాత్రి మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్పోస్టర్లు వెలిశాయి. మండలంలోని గుత్తికోయ గ్రామాలైన ఇరవెండి పంచాయతీ కోసగుంపు, మోతే పట్టీనగర్ పంచాయతీలో చింత కుంట, కృష్ణసాగర్ పంచాయతీ, టేకులచెరువు పంచాయతీ గోపాలపట్నం, ఉప్పుసాక పంచాయతీ రాజీవ్నగర్లలో ప్రజాఫ్రంట్ పేరుతో ఈ పోస్టర్లు వెలిశా యి. ఆ పోస్టర్లలో మావోయిస్టులను లొంగిపొమ్మని, జనజీవన స్రవంతిలో కలవాలని పేర్కొన్నారు. కొన్ని ప్రధాన కూడళ్లలో మావోయిస్టుల ఆత్మరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరుతో పోస్టర్లు వెలిశాయి. సిద్ధాంతం కోసం అడవిపాలైన అన్నలారా... అక్కల్లారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశా కిరణం ఎన్నడైంది..? మావోయిస్టు అగ్రనాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లి న సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రు లు కావాలని, అడవిని వీడి ప్రజల్లోకి రండి... ప్రజాస్వామ్యం గొంతుకకండి... ఆయుధాలు మనకు వద్దు... ప్రజామేధా మార్గమే మనకు ముద్దు... ఆయుధాలు వీడండి... జనజీవన స్రవంతిలోకి రండి...మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండని మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ అని పోస్టర్లు దర్శనమివ్వడంతో ఆయా ప్రాంతంలో కలకలం రేపింది.

## సోషలిస్ట్ విప్లవం కోసమే జీవిత పోరాటం చేసిన రాయల, ఎల్లన్న, యాదన్న









**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:**రాయల చంద్రశేఖర్, ఎల్లన్న,యాదన్న లు తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు అన్నారు. బుధవారం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభను పురస్కరించుకొని స్థానిక జెకె కాలనీలో ఏర్పాటు చేసిన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి ప్రభుత్వ వైద్యశాల, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనం వరకు ర్యాలీగా వచ్చి ట్రస్ట్ భవనం కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాయల చంద్రశేఖర్, ఎల్లన్నల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకొని వేటాడి చంపుతున్నారని ఆరోపించారు. పౌర ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని, దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద, సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారని విమర్శించారు. చత్తీస్గడ్ బస్తర్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తంపుటేరులు పారుస్తున్నారని, మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదని పేర్కొన్నారు.రైతు ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలను నీరుగారుస్తూ హక్కుల కాలరాస్తున్న సందర్భంలో కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం రైతు ఉద్యమాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రమక్క, కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ సతీమణి విమల, కెచ్చల రంగారెడ్డి, ముద్ద బిక్షం, నాయకులు నాయిని రాజు, జగ్గన్న, అమర్లపూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణ, బుర్ర వెంకన్న, యాకూబ్ షావలి, రేసు బోసు, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు లక్ష్యం తెలియని మంత్రులు



**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:**సీతారామ ప్రాజెక్టు లక్ష్యం తెలియకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మంత్రులు తెలియకుండా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ నాయక్ ఆరోపించారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తావని గవర్నర్ కు ఆర్డినెన్స్ పంపి మేము బీసీలకు మేలు చేస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం అమలయ్యే విధంగా చూడాలని ఇలాగే గతంలో మహారాష్ట్ర, తమిళనాడు, బీహార్ రాష్ట్రాలు బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా అమలు కాలేదన్నారు. తూతూ మంత్రంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని పత్రికల్లో ప్రకటనలు చేసినంత మాత్రాన సరిపోదని వెంటనే అమలు అయ్యే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి పనికి 20 శాతం కమిషన్లతో ప్రజా పాలన సాగుతుందని, ఒక్కొక్క మంత్రి తమ శాఖలలో కమిషన్ లేనిదే పనులు చేయడం విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, డోర్నకల్, మహబూబాబాద్, పినపాక నియోజకవర్గాలకు నీళ్లు రాకుండా కృష్ణా జలాలు పారే మధిర, పాలేరు, ఖమ్మం నియోజవర్గాలకు సీతారామ ప్రాజెక్టును ద్వారా నీళ్లను తరలించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గిరిజన ప్రాంతాలకు నీరు వచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటానని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు గుర్తుకొస్తాయని, తర్వాత వాటి ఊసే ఉండదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వీర్యం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రాజెక్టులపై చర్చిద్దామని సవాల్ విసిరే రేవంత్ రెడ్డి, చర్చిద్దాం రండి అని అంటే ఢిల్లీకి పారిపోతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు అయ్యేవరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తేనే ఉంటామని, కాంగ్రెస్ పార్టీ ఎన్ని నిర్బంధాలు, ఆటంకాలు కలిగించిన ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఇల్లందు ఉపాధ్యక్షుడు ఎస్.కె అబ్దుల్ నబీ, టేకులపల్లి మండల ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, నాయకులు బండారి శ్రీను, లలిత్ కుమార్ పాసి, వసంత్ కుమార్, యాకూబ్, ఉపేందర్, రాజేష్, చిన్నారి, యాకయ్య, మహేష్, ఇమ్రాన్, శ్రీను, రఫీ, వీరు, కృష్ణ, శ్యామ్, జయరాజు, జోగ లక్ష్మణ్, మంగ్య, సాయికుమార్, రమేష్, గోపి, రఘువీరారెడ్డి, మహేష్, మనోహర్ లాల్, రవి, భాగ్యలక్ష్మి, మౌనిక, మదార్బి, నారాయణమ్మ, మల్చూర్, నరేష్, సుభాష్, శివ ప్రసాద్, జరుపుల లచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్ కు భవనం, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి



**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:**ప్రతీ ఏటా ఫిబ్రవరి 28న టైలర్స్ డే ను ఘనంగా జరుపుకుంటూ వస్తున్నామని కుల వృత్తినే నమ్ముకున్న దర్జీల కుటుంబాలను ఏ రకంగా కూడా ఏ ప్రభుత్వం ఆదుకోలేదని ఇల్లందు టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ మౌలానా ఆవేదన వ్యక్తం చేశారు. బుధవా రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ రోజురోజుకు దర్జీ వృత్తి మనుగడ ప్రశ్నార్థకారంగా మారుతుం దని, కనీసం కొందరికి పని లేక దర్జీలు ఆర్థికంగా, అనారోగ్య సమస్యలతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి దర్జీలకు వచ్చే టైలర్స్ డే రోజున విలియం వోవే భవనాన్ని నిర్మించాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఆధునిక మిషన్లను అందజేయాలన్నారు. ప్రతి నియోజకవర్గం లో దర్జీలు తమ డిమాండ్లపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రులకు వినతి పత్రం అందజేయాల న్నారు. తెలంగాణ ప్రభుత్వ చొరవ తీసుకుంటే ఇదే స్ఫూర్తితో కేంద్ర, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు దర్జీలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నేడు ఇల్లందుకు విచ్చేస్తున్న మంత్రి సీతక్కకు వినతిపత్రం ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి సంజీవ్ నాయక్ కు లేదు



**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:** ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత సంజీవ్ నాయక్ కు లేదని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు లు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్ కాదని, ఖచ్చితంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో సంబంధం లేని వ్యక్తి ఇల్లందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సంజీవ్ నాయక్ కు ఏమైనా ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కావాలని ఉంటే కెసిఆర్ వద్దకు వెళ్లి అడగాలే కానీ ఇలాంటి విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. మరోమారు కాంగ్రెస్ పార్టీ, మంత్రులు, ఎమ్మెల్యే, ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడితే సరైన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదేవిదంగా నేడు జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరిగే కొత్త రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణికి వస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, యంపి పోరిక బలరాం నాయక్ పర్యటనకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, పడిదల నవీన్, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, ఈసం లక్ష్మణ్, పందిళ్ళ వెంకన్న, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల కోసం పనిచేస్తా



**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:** ప్రభుత్వానికి, ఉపాధ్యాయ సంఘాలకు అనుసంధానకర్తగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని సింగరేణి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న అభ్యర్థికి ఓటేసి ఉపాధ్యాయులు బాధపడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని, మీరు మొన్న వేసిన ఓటు నాకోసమే ఓటు వేశారని, దానిని ఖచ్చితంగా ఈ ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయుల కోసం ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని హామీలను అమలు అయ్యే విధంగా చూస్తానని, అవసరమైతే ఉపాధ్యాయ సంఘాలతో అమలు అయ్యేవరకు ఉద్యమం చేస్తానన్నారు. అనంతరం పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదులను అందజేశారు. ఈ సమావేశంలో పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు. లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం. దామోదర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సోమిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి. నరసయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ రావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కె. శేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి రంగారావు, ఇల్లందు మండల అధ్యక్షుడు ధారావత్. రమేష్, ప్రధాన కార్యదర్శి పి. అనిఏమేల్యా, అసోసియేట్ అధ్యక్షుడు, జె. శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి. భాస్కర్, టి. రవీందర్, జి. కళావతి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు దశం బాబు, ఏ. శ్రీనివాస రావు, బియం విజయ నిర్మల, ఉపేందర్, పటేల్, సుధాకర్ రెడ్డి, జె. భాస్కర్, లక్పతి, వి. లక్ష్మణ్, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, రవీందర్, బి. శ్రీనివాసరావు, విష్ణు ప్రియ, ధనలక్ష్మి, మహేష్, వెంకటేశ్వర్లు, రాజా గౌడ్, మంతు, కృష్ణవేణి, నరసమ్మ, నస్రిన, జరినా తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన

- ఆర్డీవో దామోదర్ రావు





**భద్రాచలం ,జూలై 16,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకుమూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా 768 మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించు కున్నారని అన్నారు.మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా కొత్త నమోదులు 149 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అందులో వయోవృద్ధులు,వికలాంగులు ట్రాన్స్జెండర్, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు జనన తేదీ సవరణలు ఆధార్ రద్దు కేసులు,సాధారణ ఎంక్వయిరీలు, మరియు మొత్తం 619 సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు.మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపుకు 983 మంది ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించడం జరిగిందని, చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు.ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయని అన్నారు. ఇంకా ఆధార సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయవలసిన వారు తమ మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలను సంప్రదించవచ్చని, దుమ్ముగూడెం పంచాయతీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, చర్ల ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం, భద్రాచలం బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు మరియు త్వరలో పంచాయతీ కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, అవసరమైతే బూర్గంపాడు మరియు భద్రాచలం దగ్గరలోని స్కూల్ ఆధార్ బృందాన్ని సంప్రదించవచ్చని అన్నారు. మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన భద్రాచలం ఇన్చార్జి తాసిల్దార్ డానియల్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఆఫీస్ ఏవో రాజేంద్రనాథ్, వంశి డిస్టిక్ మేనేజర్ స్కూల్ ఆధార్, భూక్య మోహన్ టెక్నికల్ పర్సన్, సత్యేంద్ర కుమార్ టెక్నికల్ మేనేజర్, కుమార్ కంప్యూటర్ మాన్ హోల్డర్ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది మెగా క్యాంప్ విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రజలకు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆధార్ క్యాంపుకు విశేష స్పందన



**ఇల్లందు, జులై 16, ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్యాంపులో పాల్గొని ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయవలసిన వారు తమ మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలను సంప్రదించవచ్చన్నారు. ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలోని ఈ సేవా, గుండాల యంపిడిఓ కార్యాల యం, టేకులపల్లి, ఆళ్లపల్లి బ్యాంకుల దగ్గరలోని స్కూల్ ఆధార్ టీమ్ను సంప్రదించవచ్చని తెలిపారు. స్కూల్ ఆధార్ జిల్లా మేనేజర్ వంశీ 7331115024 సెల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఆయా మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించి అవసరమైన సేవలను పొందాలని సూచించారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, జూలై 16,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు

**ఇల్లందు, జూలై 16, ప్రజాజ్యోతి :** డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అర్హత గల అభ్యర్థులు ఆగస్టు 13వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై. చిన్నప్పయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బి. నాగేశ్వరరావు లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో చేరు విద్యార్థులు పలు కోర్సులలో 2025- 26 విద్యాసంవత్సరం ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఆయా కోర్సులలో చేరడానికి విద్యార్హతలు ఫీజు, కోర్సులు తదితర వివరాలు అధ్యయన కేంద్రం 137 ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 7382929737 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## పిఆర్టియు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం

- ఉపాధ్యాయులకు ఆరోగ్య భరోసా అందించే బాధ్యత
- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**టేకులపల్లి,జూలై16,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,బిసి గురుకుల పాఠశాల లలో పర్యటించిన పిఆర్టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయులచే పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సిని అందించి నగదు రహిత హెల్త్ కార్డులను అందించే బాధ్యత పిఆర్టియుదే అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సమస్యలు తోడు ఉండి, మీ సమస్యల పరిష్కారానికి పడతానని వారు తెలిపారు. ఉపాధ్యాయుల పిఆర్టియు సంఘం నాయకులు ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారు వెన్నంటే ఉంటూ మీకు మేము తోడుగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చే విధంగా లోకల్ బాడీ నాయకులు ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు ధనికొండ శ్రీనివాస్,తన్నీరు శ్రీనివాస్ దశమ్ బాబు ,విజయ నిర్మల , శ్రీనివాస్ రెడ్డి ,పిఆర్టియు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు నరసయ్య,అసోసియేట్ అధ్యక్షులు రవీందర్ , టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు , మండల నాయకులు రమణ ,బాలాజీ,లక్పతి, ధనలక్ష్మి ,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## నీళ్లు, నిధులు, నియామకాలే
# ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి.
- ప్రజా పాలనలోనే నెరవేరిన చిరకాల కోరిక
- లిఫ్ట్ ఇరిగేషన్ తో గిరిజనుల భూములు సస్యశ్యామలం
- రాజకీయ లబ్దికోసం తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసారు
- రెవిన్యూ, గృహనిర్మాణం, పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి






**ములకలపల్లి, జూలై 16, ప్రజా జ్యోతి:** తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాలే లక్ష్యంగా పనిచేస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ లబ్దికోసం రాష్ట్ర విభజన సమయంలో కృష్ణ, గోదావరి జలాల విషయంలో తెలంగాణ రైతాంగానికి అందకుండా అన్యాయం చేసారని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ మువ్వా విజయబాబు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు లతో కలిసి మండలంలోని తిమ్మపేట ఎత్తి పోతల పథకం మోటార్లు ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం డిచార్జ్ పాయింట్ వద్ద ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చుట్టూ నీరున్న సాగునీరు అందక బీడు భూములు గా మారుతున్న మారుమూల గిరిజనుల భూములు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లోనే సస్యశ్యామలం అవుతున్నాయన్నారు.తిమ్మంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 840 ఎకరాలు సాగులోకి వస్తుందని, ఇంకా నీటి లభ్యతను బట్టి ఇరిగేషన్ కింద సాగును పెంచుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో రాజకీయ లబ్దికోసం గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం వద్ద తలొగ్గి సాగునీటి వాటా అందకుండా తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేసారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సైతం రాజకీయ లబ్దికోసమే తెలంగాణపై కపట ప్రేమ చూపిస్తూ బంకచర్ల విషయంలో ఆంధ్రకు వత్తాసు పలుకుతుందన్నారు. గతం లో జరిగిన అపెక్స్ కమిటీ మిటింగ్ లో రాజకీయ లబ్ది కోసం గత ముఖ్య మంత్రి కేసీఆర్, సంబంధిత శాఖా మంత్రి నోరుమెదపకకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యం వల్లే తెలంగాణలో సాగునీటి కష్టాలు వచ్చాయన్నారు. నేడు జరిగిన అపెక్స్ కమిటీ మిటింగ్ లో రాష్ట్రరైతుల పక్షానా కోట్లాడి తెలంగాణ వాటాకు వచ్చే సాగునీరు సాధించే వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు కృషిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన తెలంగాణ వాటా కు రావాల్సిన నీటిని సాదించే వరకు ఊరుకునేది లేదన్నారు. ప్రజా పాలనలోనే రైతులు సుభిక్షంగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ రాహుల్, తహసీల్దార్ గన్యా , ఇరిగేషన్ ఈఈ సురేష్, సిఈ డి ఈ మోతిలాల్, ఏఈ గపూర్, ఆర్ ఐ భద్రు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, జిల్లా నాయకులు బత్తుల అంజి, జూపల్లి రమేష్, కారం సుదీర్, అనుమాల సత్యనారాయణ, తిరుపతి రెడ్డి, శనగపాటి రవి, బాల అప్పారావు, సురభి రాజేష్, కొప్పుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పటల్ లు నిబంధనలు పాటించాలి

- అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దు
- డా. ఎస్. జయలక్ష్మి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి
- నియోజకవర్గ కేంద్రంలో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ క్లినిక్ లో ల్యాబ్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయలక్ష్మి





**అశ్వారావుపేట, జూలై 16, ప్రజాజ్యోతి:** ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాలు నిబంధనలు పాటించాలని, అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్. జయలక్ష్మి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్ లలో తమ సిబ్బందితో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర్సింగ్ హోమ్ రికార్డులను తనిఖీ చేసి, నిబంధనలు పాటించకపోవడంతో సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ నిబంధనలను పాటించని, అనుమతులు లేని ప్రైవేట్ హాస్పిటల్స్ పై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు కూడా అర్హత కలిగిన వైద్యులతో మాత్రమే వైద్యం చేయించుకోవాలన్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్లో సైతం మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆమె వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. వర్షాకాలం సమీపించినందున క్షేత్ర స్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి అనారోగ్యం వచ్చిన తక్షణమే ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొచ్చి వైద్య సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఏ ప్రోగ్రాం అధికారి డా. మధు వరుణ్, డిప్యూటీ పైజ్మోమో హియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభయాంజనేయస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

**భద్రాచలం, జూలై 16,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్నిగురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బుధవారం తెలిపారు.

### నేడు బహిరంగ వేలం...

అభయాంజనేయస్వామి ఆలయంలో 1.08.2025 నుంచి 31.07.2028 వరకు మూడేళ్ల కాలానికి ఉదహరించిన కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, ఫ్యాన్సీ సామాగ్రికి సంబంధించి గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## భక్తులు, పర్యాటకుల సౌకర్యార్ధం టాయిలెట్స్ ఏర్పాటు

- భద్రాచలం ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవోలు



**భద్రాచలం, జూలై 16 ప్రజాజ్యోతి:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సౌకర్యార్ధం సీఎస్ఆర్ నిధులు రూ. 65లక్షలతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం నూతన టాయిలెట్లను వారు ప్రారంభించి మాట్లాడారు. ముక్కోటి, శ్రీరామనవమి, ఇతర పండుగల సమయంలో భద్రాద్రి రామాలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సౌకర్యార్ధం ప్రధాన కూడళ్లలో టాయిలెట్లను నిర్మించడం జరిగిందని, గతంలో ఇవి లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. గోదావరికి వెళ్లే దారిలో ఒకటి, బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్డులో కళాశాల సమీపంలో మరో రెండు టాయిలెట్లను నిర్మించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వాటి పరిశుభ్రతకు సిబ్బందిని నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నీటివసతి ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్రావు, పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐటీసీ అధికారులు శ్యాంకిరణ్, చెంగల్రావు, కనకమేడల హరిప్రసాద్ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**టేకులపల్లి,జూలై16,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుధవారం టేకులపల్లి మండలాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్న పార్టీ దమ్మున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రైతులను ఉన్నత స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలను ఉన్నతాధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు లాభాల బాటలో పైనుంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని వారు తెలిపారు. కానీ బిఆర్ఎస్ పార్టీ వారికి తోచినది , వారు అనుకున్నవన్నీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలలో మన్నలు పొందాలని విషపూరితమైన రాజకీయలు చేస్తుందని ప్రజలు తీసుకొవాలి అని వారు తెలిపారు. అధికారంలో ఉన్న,లేకున్నా పేద బడుగు, బలహీనవర్గాల.రైతులకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరభద్రం , ఎంపీడీవో మల్లీశ్వరి, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై ఆలకుంట రాజేందర్, హౌసింగ్ ఏఈ గణేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ ,మండల నాయకులు ఇది గణేష్,మోకాళ్ళ పోషాలు, బానోత్ రవి, ఇస్లావత్ రెడ్యా నాయక్, అజ్మీరా శివ, బొడ్డు అశోక్,శంకర్ నాయక్,శ్రీనివాస్, బండ్ల రజిని, సుదీప్ ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.